ఆదివారం, తెలంగాణ
24 ఆగస్టు 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## గొర్రెలు మేకలలో పి. పి. ఆర్. వ్యాధి నిరోధక టీకాలు

**జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డా జి వి రమేష్**



**నల్గొండ ఆగస్టు 23( నినాదం):** గొర్రెలు ,మేకలలో పి పి ఆర్ వ్యాధి నిరోధక టీకాలు ఆగస్టు 26 నుండి సెప్టెంబర్ 10 వరకు అన్ని గ్రామాలలో వేయటానికి ఏర్పాట్లు చేయటం జరిగింది. జిల్లా పశు వైద్య, పశు సమర్థత శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పశు వైద్య సిబ్బంది 54 బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో టీకాలు కార్యక్రమం చేపడతారు పి పి ఆర్ వ్యాధి చాలా ప్రాణాంతకమైనది. దీనివలన గొర్రెలు, మేకల్లో మరణాలు సంభవిస్తాయి ముందు జాగ్రత్తగా టీకాలు వేయించుకున్నట్లయితే, జీవాలను వ్యాధి నుండి కాపాడవచ్చు జీవాల పెంపకం దారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం .

**వ్యాధి వ్యాప్తి చెందే విధానం**
గొర్రెలు మరియు మేకలలో మార్బిల్లి వైరస్ వలన పెస్టిడిస్ పెటైటిస్ రూమి నాంట్స్ ( పి. పి. ఆర్. ) అనే అంటు వ్యాధి సోకుతుంది. ఈ వ్యాధి జీవాలకు సరైన గాలి వెలుతురు అందకపోవడం, కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం ద్వారా మరియు వర్షాల వల్ల వ్యాధి ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. వ్యాధిగ్రస్త జీవాలను కొనుగోలు చేసి మందలో కలపడం ద్వారా ఇతర జీవాలకు ఈ వ్యాధి సోకుతుంది. వ్యాధిగ్రస్త జీవాలు విసర్జించే పేడ మరియు ఇతర స్రావాల ద్వారా ఈ వ్యాధి ఇతర జీవాలకు సోకుతుంది.

**వ్యాధి లక్షణాలు**
ఈ వ్యాధి సోకిన గొర్రెలు, మేకలలో అధిక జ్వరం రావడం, కంటి నుండి మరియు ముక్కు నుండి నీరు కారడం, నోటిలో పొక్కులు ఏర్పడటం, జిగురుతో కూడిన విరోచనాలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందుకే దీనిని పారుడు వ్యాధి అని కూడా అంటారు. ఇంకా వ్యాధి ముదిరినప్పుడు ముక్కు నుండి చీము కారడం, నోటిలోని చిగుళ్లపై, నాలుక పై పుండ్లు (అల్సర్స్) రావడం జరుగుతుంది. వ్యాధిగ్రస్త జీవాలలో ఆకలి మందగించి పోవడం, మేత మేయక పోవడం, అధిక విరోచనాలు మరియు దగ్గుతో కూడిన బ్రాంకో నిమోనియా వంటి లక్షణాలతో 5 నుండి 10 రోజులలో మరణాలు సంభవిస్తాయి.

**వ్యాధి నిర్ధారణ**
చనిపోయిన జీవాల శవ పరీక్ష చేసినపుడు చిన్నప్రేగులు మరియు పెద్ద ప్రేగులలో రక్తపు చారలు (జీబ్రా మార్కింగ్స్ ) కనిపించుట ద్వారా మరియు పైన తెలిపిన శ్వాసకోశ, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన లక్షణాల ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చును. వ్యాధిగ్రస్త జీవాల నుండి రక్త నమూనాలను మరియు చనిపోయిన జీవాల నుండి ప్రేగు యొక్క సోషరస కణితులను, ఊపిరితిత్తులు, ప్లీహము వంటి నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించి వ్యాధిని నిర్ధారించవచ్చును.

**వ్యాధి చికిత్స**
ఈ వ్యాధికి సరైన చికిత్స లేదు. పశు వైద్యశాలని సంప్రదించి చికిత్సను అందించుట ద్వారా వ్యాధిగ్రస్త జీవాలను కాపాడుకొనవచ్చును. పశు వైద్యుని సలహా మేరకు వ్యాధి లక్షణాలను బట్టి యాంటీ బయాటిక్ మందులు మరియు యాంటీ పైరటిక్ మందులు వాడుకోవాలి. నోటి పుండ్లు తగ్గడానికి బోరిక్ ఆసిడ్ కలిపిన గ్లిజరిన్ ను పూయాలి. మేత మేయని జీవాలకు జావ, అంబలి త్రాగించడం చేయాలి.

**వ్యాధి నివారణ**
పి. పి. ఆర్. వ్యాధి అంటువ్యాధి కావున వ్యాధి సోకిన జీవాలను వెంటనే ఆరోగ్యవంతమైన జీవాల నుండి వేరు చేసి చికిత్స అందించాలి. కొత్తగా కొనుగోలు చేసిన జీవాలను కొన్ని రోజులు వేరుగా ఉంచి వ్యాధి లేదని నిర్ధారించిన తర్వాతనే మందలో కలపాలి. ఈ వ్యాధిని నివారించడానికి వ్యాధి సోకక ముందే పి. పి.ఆర్. టీకాలు వేయించాలి ముఖ్యంగా ఈ వ్యాధి సంవత్సరం వయస్సు లోపు ఉన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది కావున వాటికి తప్పనిసరిగా టీకాలు వేయించాలి. టీకాలను 4 నెలలు ఆపైన వయస్సు ఉన్న గొర్రెలు, మేకలు అన్నింటికి 1 మి.లీ. చొప్పున చర్మం కింద వేయించాలి. తద్వారా పి పి ఆర్ వ్యాధి రాకుండా అరికట్ట వచ్చును.

## విద్యార్థులకు తప్పని తిప్పలు...?

**మురుగునీరు ఏరులై పారిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు**




**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 23 (నినాదం):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి అంబేద్కర్ విగ్రహం ముందు నుండి శనివారం మురుగునీరు కాలువ నుండి ప్రధాన రహదారి పై పారుతున్నప్పటికీ పత్రికలలో పలుమార్లు ప్రచురించిన సమస్య పరిష్కార దిశగా మున్సిపల్ కమిషనర్ దశరథ్ చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామ ప్రజలు విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరులో నుండి కాలినడకన పాఠశాలకు వెళ్లే విద్యార్థులు పదాచార్యులు పాలకులు మొద్దు నిధురాను వదిలి గ్రామాల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలన్నారు. వెంటనే ఇట్టి సమస్యను సిబ్బందితో పరిష్కరించకపోతే మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

### బ్రిడ్జి నిర్మాణం జరపాలంటూ

## రైతుల నిరసన

**నాట్లు వేసిన నుండి పంట చేతికి వచ్చేవరకు తప్పని కష్టాలు**

**రైతుల సొంత డబ్బులతో**

**గండిపడిన ప్రాంతానికి తాత్కాలిక మరమ్మత్తులు**



**కోదాడ,ఆగస్టు 23(నినాదం ):** రైతులు సాగు చేసే పొలాలకు వెళ్లే రహదారిపై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయాలంటూ శనివారం కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన రైతులు గండి పడిన ప్రదేశంలో మోకాళ్ళ లోతు నీటిలోకి దిగి నిరసన వ్యక్తం చేశారు.గతంలో రెండు మూడు సార్లు తమ సొంత పైసలతో గండి పడిన ప్రాంతాన్ని తాత్కాలిక మరమ్మత్తులు చేసుకొని పంట సాగు చేసుకుంటున్నాం.తమ పొలాలకు భార్య పిల్లలతో,ట్రాక్టర్లు వెళ్లాలంటే రహదారి సరిగ్గా లేదంటున్నారు.నారు వేసిన దగ్గర నుండి పంట చేతికి వచ్చేవరకు మా రైతుల కష్టాలు ఎవరూ పట్టించుకోవడం లేదు అంటున్నారు.పొలానికి మందులు సల్లాలంటే ఈ వయసులో 40 నుండి 50 కిలోల బరువున్న మందు కట్టలను తలపై పెట్టుకుని మోకాళ్ళ లోతు నీటిలోకి దిగి పైకి ఎక్కాలంటే చాలా ఇబ్బంది అవుతుందంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు,రాజకీయ నాయకులు వెంటనే స్పందించి శాశ్విత పరిష్కారం తో బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసి రైతులను కాపాడాలని కోరారు.

## రత్నగిరి జాతరకు పోటెత్తిన భక్తజనం





- **పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసులు**
- **గిరి ప్రదక్షణ ఏర్పాటు చేయాలంటున్న భక్తులు**

**భీమదేవరపల్లి ఆగస్టు 23 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రత్నగిరిలో గుట్టపై కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి జాతర కన్నుల పండువగా జరిగింది. శ్రావణమాసం చివరి రోజు జరిగే మీ జాతర కు గుట్ట కింద ఉన్న ఆలయంలో వేకువజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గుట్ట పైకి ఎక్కి గుహలో కొలువు దీరిన స్వామివారిని దర్శించుకున్నారు. జాతరకు వచ్చిన భక్తులు స్వామి వారు కొలువై ఉన్న గుట్ట చుట్టూ గిరి ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.స్వామి వారి సన్నిధిలో ఇందారం శ్రీనివాస శర్మ భక్తులకు గోత్ర నామార్చన తో పాటు ప్రత్యేక పూజలు చేశారు. జాతర నిర్వాహకులు గుట్టపైకి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ దారి సక్రమంగా లేకపోవడంతో భక్తులు గోవింద నామస్మరణతో పైకి ఎక్కారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం గుట్ట పై కొన భాగానికి వెళ్లి శిఖరం వద్ద దీపంలో నూనె పోశారు. తమ కష్టాలు తొలగి పోవాలని, కోరిన కోరికలు నెరవేర్చాలని దీపంలో నూనె పోశారు.గుట్టపై నుండి చుట్టూ పచ్చని పంట పొలాలు, ప్రకృతి రమణీయత, ఆహ్లాదకర వాతావరణం కనిపించడంతో భక్తులు ప్రకృతి అందాలను వీక్షించి పులకరించి పోయారు. యువత ప్రకృతి అందాలను తమ సెల్ ఫోన్ లలో బంధించారు. జాతరలో వంగర ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారిణి రూబీనా రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. భక్తుల సౌఖర్యార్థం జాతర నిర్వాహకులు పూర్తి సదుపాయాలు కల్పించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ పర్యవేక్షణలో వంగర, ముల్కనూరు ఎస్సైలు దివ్య, రాజు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. జాతరలో భక్తులకు పోలీసులు చేస్తున్న సేవల పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి..




**కోదాడ, ఆగస్టు 23(నినాదం):** యువత స్వయంకృషితో ఎదగాలని టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ లు అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన సిహెచ్ ఉపేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అనంతగిరి రోడ్డు వివి రెడ్డి కాలేజీ ఎదురుగా మన కోదాడ సెలబ్రేషన్ నూతన థియేటర్ ను వారు ఇరువురు ప్రారంభించారు.అనంతరం థియేటర్లో ప్రదర్శించిన కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా థియేటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువుకై వేచి చూస్తూ సమయం వృధా చేసుకోకుండాయువత తమకున్న నైపుణ్యాన్ని బట్టి స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కాంగ్రెస్ యువజన నాయకులు డేగ శ్రీధర్ , చల్లా కొండల్ రెడ్డి,ఎస్ కె ముస్తఫా , ధావన్,విశ్రాంత ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు, పిడమర్తి వెంకటేశ్వర్లు, బంకా స్రవంతి, సిహెచ్ జానకి, తిరపయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూసా అలీ ఖాన్‌కు నేషనల్ ప్రోమినెన్స్ అవార్డ్స్2025

**డిప్యూటీ స్పీకర్ శ్రీ జాటోత్ రామ్ చందర్ నాయక్ చేతుల మీదుగా సన్మానం**



**మిర్యాలగూడ ఆగస్టు 23 ( నినాదం):** మిర్యాలగూడ నటుడు నిర్మాత సామాజికవేత్త డాక్టర్ మూసా అలీ ఖాన్ కు తెలంగాణ డిప్యూటీ స్పీకర్ శ్రీ జాటోత్ రామ్ చందర్ నాయక్ చే నేషనల్ ప్రోమినెన్స్ అవార్డ్స్2025 గౌరవ సన్మానంను హైదరాబాదు బంజారాహిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.నేషనల్ ప్రోమినెన్స్ అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ డిప్యూటీ స్పీకర్ శ్రీ రామ్ చందర్ నాయక్ స్పెషల్ గెస్ట్ శ్రీ కోటా కుమార్ ఫౌండర్ అండ్ చైర్మన్ అక్షర డైమండ్స్ అండ్ జువెలర్స్ గౌరవ అతిథులు టి ఎఫ్ ఐ డైరెక్టర్ మరియు సినీ దర్శకుల సంఘం అధ్యక్షులు శ్రీ వీర శంకర్ కార్యక్రమ నిర్వాహకులు శ్రీ అభినవ్ లు హాజరై డాక్టర్ మూసా అలీ ఖాన్ ను ఘనంగా సన్మానించారు.తెలంగాణ డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ నేషనల్ అవార్డు అందుకోవటం గర్వంగా సంతోషంగా ఉందని డిప్యూటీ స్పీకర్ చేత అవార్డు తీసుకోవడం వల్ల నాకు బాధ్యత ఇంకా పెరిగిందని సేవా కార్యక్రమాలలో సినిమా టీవీ అవార్డుల కార్యక్రమాలలో పాల్గొంటూ ఎప్పటికప్పుడు నూతన కళాకారులను పరిచయం చేస్తూ కళా సంస్థలకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని నన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మరియు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ సోషల్ మీడియా ద్వారా నన్ను ఆశీర్వదిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## లక్ష్మీపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎర్నేని శంకుస్థాపన

**కోదాడ,ఆగస్టు 23(నినాదం):**కోదాడ మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డు లక్ష్మీపురంలో రూ.3 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పనుల జాతరతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, మేకపోతుల సత్యనారాయణ, ముస్తఫా, నిజాం, కృష్ణబాబు, వీరబాబు, జానీ, పగ్గిళ్ల వెంకన్న, రఫీ, లక్ష్మి, బొబ్బమ్మ, పున్నమ్మ, అపరాజ్యం పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**

**మిర్యాలగూడ , ఆగస్టు 23 (నినాదం ):**వినాయక చవితి పండగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణికి సిద్ధంగా ఉన్నాయని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ విలేఖరులకు తెలిపారు. వచ్చిన విగ్రహాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణయే లక్ష్యంగా 4000 మట్టి గణపతులు తెప్పించామని ఆయన తెలిపారు. విగ్రహాలను పండగకు ఒక రోజు ముందు వినాయక భక్తులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చే పంపిణి చేయిస్తామని తెలిపారు. ప్రజలు రసాయన రంగులతో సిద్ధం చేసిన విగ్రహాలకు దూరంగా ఉండాలని జలకాలుష్యం కాకుండా మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. ఆయన వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.



## హకీంపేటకేనా అన్ని-దుద్యాలకేవీ

### -బుస్స చంద్రయ్య



కొడంగల్, ఆగస్టు 23 (నినాదం):
దుద్యాల మండలం లో ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహిళా సంఘం భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, మోడల్ స్కూల్, మహిళా జూనియర్ కళాశాల, ఎస్సీ ఎస్టీ బిసి హాస్టల్స్,గ్రంథాలయం, ఎస్బీఐ బ్యాంకు ఇలా అన్నింటిని మండలంలోని హకీంపేట గ్రామంలో నెలకొల్పడం సరికాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు. మండల ప్రజలతో కలిసి దుద్యాల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ప్రజలకు ఉపయోగపడే, అన్ని వసతులు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తేనే ప్రజలకు అందుబాటులో ఉంటాయని, మండల కేంద్రాన్ని వదిలి హకీంపేటకే అన్ని తరలించడం సరికాదని, ఇలా చేయడం వల్ల మండల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని లేఖలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. అధికార పార్టీ నాయకులు చొరవ తీసుకుని మండల కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజు, లక్ష్మణ్,దేవిబాయి, కవిత, గోవిందు, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో సకాలంలో సిసి రోడ్లు పూర్తి చేయాలి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని ఆకాశ్ లేఔట్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెలలో కలిసి సంప్రదించగా వారి సమస్యపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు నిర్మాణానికి కులం హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్లను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్ పెట్ ప్రకాష్ రావు, రేవంత్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి, హరి వర్ధన్, కాలనీవాసులు అజిత్ రామారావు, రామకృష్ణ, సత్య వంశీకృష్ణ, సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, మణిద్వీప్, వెంకట్, సంజీవరెడ్డి, అంజాద్, నర్సింగరావు, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్త పోరాట యోధుడు- దాశరథి రంగాచార్య

### -డా.శ్రీనివాస్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



**కొడంగల్, ఆగస్టు 23 (నినాదం):**
దాశరథి రంగాచార్య సాహితీవేత్త యే కాదు పోరాట యోధుడు అని కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా"శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రంగాచార్య జయంతి సందర్భంగా కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు సాహిత్యంలో ఆయన పాత్ర మరువలేనిదనీ, దాశరథి రంగాచార్య, దాశరథి కృష్ణమాచార్య ఇద్దరు అన్నదమ్ములు తమ కళాన్ని విల్లుగా మలిచి నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్య పరిచిన వైతాళికులని కొనియాడారు. నేటి విద్యార్థులు, యువత వారిని ఆదర్శంగా తీసుకుని, సాహిత్యం పై దృష్టిసారించాలనీ, పోరాట పఠిమను అలవరచుకోవాలనీ, సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐక్యూఎసి కోఆర్డినేటర్ టి.రాంబాబు, ఆర్. శ్రీనివాస్, ఎన్.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన బైకు దొంగలు..

### - సిబ్బందిని అభినందించిన సీఐ




**.నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరువాహన చోదకులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న నాలుగు బైకులు ఒక ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ అశోక్ రెడ్డి వెల్లడించారు. ఆగస్టు 29 రాత్రి ఉపాధ్యాయుడు కృష్ణ బైకు తన ఇంటి ముందు నిలిపి 30 తారీకు ఉదయం చూసుకో బైక్ పోయిందని గమనించి స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వద్ద వాహనా తనిఖీలు చేపట్టడం జరిగిందని. ఈ తనిఖీలో యుగంధర్ నాయుడు( 24 ),వేపూరి నీలాంబరి (22 ) వేరువేరు వాహనాలపై వస్తుండగా లైసెన్ మరియు వాహనాలకు సంబంధించిన పత్రాలు తనిఖీ చేశామని . వివరాలు చెప్పడంలో వాళ్ళు తడబాటును గమనించి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి పూర్తి విచారణ చేపట్టడంతో అసలు విషయం బయట పెట్టార ని తెలిపారు. వారి వద్ద నుండి నాలుగు బైకులు ఒక ఆటో ను స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ 3. 95.000 ఉంటుందని తెలిపారు. ఈ విచారణలో పూర్తిస్థాయి సహకారం అందించిన సిబ్బంది వెంకటేష్ రమేష్ భీముడును అభినందించారు. వారి ముగ్గురి రివార్డుకై పై అధికారులకు ప్రపోజ్ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గోవర్ధన్, ఉన్నారు.

## మొక్కలు నాటి సంరక్షిద్దాం

### -మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్

**కల్వకుర్తి, ఆగస్టు 23 (నినాదం) :**
ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షిద్దామని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ అన్నారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 17వ వార్డు కాలనివాసులకు మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్ లు పూల మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలతోనే జీవకోటికి



ప్రాణాయువు లభిస్తుందని అన్నారు.విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కాలనీవాసులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆరీఫ్, వార్డు అధికారిని శోభా,ఆర్పీ అలివేలతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలను చేరవేయడంలో మొద్దులగూడెం ప్రథమ స్థానం

**దమ్మపేట, ఆగస్టు 23(నినాదం):**
మండల పరిధి లోని మొద్దులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందడుగులో ఉన్నారు. పార్టీ చేపట్టిన 'ఇంటింటికి కాంగ్రెస్' కార్యక్రమం దీనికి ముఖ్య కారణమని చెప్పవచ్చు. ఈ కార్యక్ర మం ద్వారా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు నిజంగా పేదలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్నారు. అంతేకాకుండా పథకాలు అందని వారి వివరాలను సేకరించి, వాటిని వారికి అందేలా చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన వల్ల ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం, వాటిని పరిష్కరించడా నికి ప్రయత్నించడం సాధ్యమవుతోంది.

**ప్రజలకు చేరువవుతున్న ప్రభుత్వ పథకాలు......**
కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారంలో పలు కీలక పథకాలపై దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా వీధివీధిలో ఫ్లెక్సిలను ఏర్పాటు చేసి ప్రజలకు పథకాల గురించి తెలియజేస్తున్నారు. రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం, మహిళలకు



ఉచిత బస్సు ప్రయాణం, రూ. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల లోపు ఉచిత గృహ విద్యుత్, రైతులకు ఉచిత వ్యవసాయ విద్యుత్, సన్న వడ్లకు రూ. 500 బోనస్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా ప్రజలు తమకు ఏ పథకాలు వర్తిస్తాయో తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకునే అవకాశం స్థానిక నాయకులు కల్పిస్తున్నారు.

**సంక్షేమ కార్యక్రమాల అమలు....**
పైన పేర్కొన్న పథకాలతో పాటు, పార్టీ మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుంది, ప్రతి గ్రామంలో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు అలాగే అత్యవసర సమయంలో పేదలకు ఆసుపత్రి ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఓసి వంటి వాటి గురించి ప్రచారం చేస్తూ అవసరమైన వారికి సహాయం అందేలా చూస్తున్నారు. ఈ సమగ్రమైన ప్రచార పద్ధతులు, ప్రజా సంక్షేమం పట్ల పార్టీకున్న నిబద్ధత మొద్దులగూడెంలో కాంగ్రెస్ పార్టీని స్థానికంగా బలోపేతం చేశాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావడమే కాకుండా, వారిలో పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచడంలో కూడా ఈ కృషి ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ బాల శ్రీధర్, యూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎస్కే కాసిం అనంతుల అయ్యప్ప పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజిద్దాం

**కల్వకుర్తి ఆగస్టు 23 (నినాదం) :**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరం మట్టి గణపతిని పూజిద్దామని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు అన్నారు.ఈ నెల 27 న జరుపుకొనే వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు మట్టి గణపతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీలోని ప్రజలు మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కులమతాలకు అతీతంగా వినాయక చవితి పండుగను సామరస్యంగా ప్రశాంత వాతావరణంలో అందరు కలిసికట్టుగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు రమేష్,14వ



వార్డు కాలనీవాసులు భగవంతచారి, విష్ణువర్ధన్ చారి,జీవబ్రహ్మం, లక్ష్మమ్మ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్షకు బీసీ శ్రేణులు తరలిరండి

**కల్వకుర్తి, ఆగస్టు 23 (నినాదం) :**
వెనుకబడిన వర్గాలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 25న ఇందిరా పార్క్ వద్ద చేపట్టే సత్యాగ్రహ దీక్షకు బీసీలు భారీగా తరలి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీ లకు, చట్టబద్ధతతో కేటాయించాలని 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 25 తారీకున హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర సత్యాగ్రహ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్నటువంటి బీసీ సామాజిక వర్గానికి చెందిన బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోయే బీసీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దయ్య యాదవ్ కోరారు.

### సిపిఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతిపట్ల

## మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 23(నినాదం):**
సిపిఐ దిగ్గజ నేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రెండుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికైన ఆయన ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాడారని కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేసి, దశాబ్దాలపాటు సిపిఐలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన నీతి, నిజాయితీ, త్యాగస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడి, నిరాడంబరంగా జీవించారని గుర్తుచేశారు.



స్వాతంత్ర సమరయోధుడు వెంకట్రామిరెడ్డి కుమారుడిగా తెలుగు ప్రజలకు గౌరవం తెచ్చారని, సిపిఐలో క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఆయన ప్రసంగాలు మేధావులను ఆకట్టుకోవడమే కాకుండా, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శకమని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమాలకే కాకుండా తెలుగు ప్రజలకు కూడా తీరని లోటు అని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పీడీఎస్ యూ విద్యార్థి పోరుబాటను విజయవంతం చేయండి

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23 (నినాదం) :**
ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు విద్యారంగ సమస్యలు పరిష్కార దిశగా పిడిఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి పోరుబాటను విజయవంతం చేయాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.కర్క గణేష్ కోరారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నీలం రామచంద్రయ్య భవన్ లోని కోటగల్లీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్క గణేష్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న, ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పిందన్నారు. వెంటనే విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ



500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు. నిజా మాబాద్ జిల్లాకు ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా నాయకులు నసీర్,వినోద్, సృజన్, వైష్ణవి,నందిని,మహేందర్, మని తేజ,కార్తీక్,విజయ్, మానస తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానం రద్దు చేయాలి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం) :**
సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఈ విధానాన్ని రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని నాగర్ కర్నూల్ జిల్లా పిఆర్టీయూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి అన్నారు. పిఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయ అడ్మినిస్ట్రేట్ అధికారి చంద్రశేఖర్ కు శనివారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు.అనంతరం సాయి రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీపీఎస్ విధానం రద్దు చేసే అవకాశం వచ్చిన అప్పటి ప్రభుత్వం 2014 ఆగస్టు 23న జీవో నెంబర్ 28 ద్వారా సీపీఎస్ విధానంలో కొనసాగుతామని చెప్పడం బాధాకరమన్నారు. ఆగస్టు 23 సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినంగా పరిగణిస్తున్నామని అన్నారు. జీవో నెంబర్ 28 ని వెంటనే రద్దు చేయాలని నూతన రాష్ట్ర ఏర్పాటు తర్వాత మనకు ఉన్న అవకాశాన్ని గత ప్రభుత్వం ఉపయోగించుకోకపోవడంతో సిపిఎస్ రద్దు అవకాశాన్ని కోల్పోవడం జరిగింది కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము జీవో 28 ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి ఓ పి ఎస్ అమలు చేయాలని నేటి శనివారం జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగిందని



ఆయన తెలిపారు. అనంతరము జిల్లాలోని మండల కేంద్రాలలో తహసీల్దార్లకు అదేవిధంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ అధికారికి సిపిఎస్ రద్దు చేయాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు మరియు జిల్లా పిఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తీర్మానం లేకుండా సొమ్ము స్వాహా...

**కోదాడ,ఆగస్టు 23(నినాదం):** తీర్మానం లేకుండా నగదును స్వాహా చేసిన ఘటన సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కొండాపురంలో చోటుచేసుకుంది. బాధితులు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. గ్రామానికి ఇందిరా-2 మహిళ సంఘంలో 12 మంది సభ్యులు ఉన్నామని, సంఘం నుంచి ఒక్కొక్కరు 33వేలు అప్పుగా తీసుకున్నట్లు బాధితులు పేర్కొన్నారు. వీబీకే కవిత 33 వేల నగదును 83వేలుగా చూపించి తప్పుడు ప్రాంశరీ నోట్లు తయారు చేసినట్లు ఆరోపించారు. బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా అసలు విషయం బయటపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సార్లు ఎలాంటి తీర్మానం లేకుండా పది లక్షలు డ్రా చేసి తమపై అప్పు నెట్టినట్లు ఆరోపించారు. వేలు ముద్ర పెట్టె సభ్యులు సంతకం ఎలా పెడతారని ప్రశ్నించారు. ఫోర్జరీ చేసి తప్పుడు పత్రాలు సృష్టించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసి వీబీకే కవితపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇదే విషయంపై చిలుకూరు ఏపీఎం వీరబాబును వివరణ అడగగా... బాధితులు రాతపూర్వకంగా కంప్లైంట్ చేశారని, ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.


## సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 23(నినాదం):** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించినటువంటి కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి జిల్లా పార్టీ కార్యాలయం వద్ద, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులుమేకల దాస్,రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ అలీఖాన్, బీమనాథుని సుదర్శన్ ,లింగం రవీ జిల్లా సమితి సభ్యులు, దేవి పోచన్న, మిర్యాల రాజేశ్వరరావు,కొట్టే కిషన్ రావుతదితరులు పాల్గొన్నారు.


## జాతరకు హాజరయ్యే భక్తుల కొరకు రహదారి మరమ్మత్తు పనులు పూర్తి

### -కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (నినాదం న్యూస్):**
జిల్లాలోని వాంకిడి మండలం సరంధి గ్రామంలో ఈ నెల 23న భవాని జాతర జరుగనున్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రహదారి మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. పొలాల అమావాస్య సందర్భంగా జరుగనున్న జాతరకు వేలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, రవాణాకు ఇబ్బందులు కలుగకుండా రహదారి మరమ్మత్తు కొరకు అందిన ప్రతిపాదనల మేరకు 60 వేల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా 1 కిలోమీటర్ మేర దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు జాతరకు హాజరై పండుగ వేడుకలా జరుపుకోవాలని తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి మృతి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 23 (నినాదం):**
ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీరాంపూర్ హిమ్మత్ నగర్ కు చెందిన చింతల నర్సింగ్ (47) స్థానిక ఓసీపీలో వోల్వో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ మధ్యకాలంలో చేతిలో డబ్బులు లేకపోవడంతో తీవ్ర మనస్థాపం చెందాడు. భార్య లత ఆశా కార్యకర్త శనివారం ఉదయం డ్యూటీ కి వెళ్ళింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విధులు ముగించుకుని వచ్చిన భార్య తలుపులు తెరిచి చూడగానే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

## ఘనంగా పొలాల అమావాస్య



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23(నినాదం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాలలో శనివారం పొలాల అమావాస్య పండుగను ఘనంగా జరుపుకున్నారు. వ్యవసాయ రంగంలో తమకు చేదోడు వాదోడుగా ఉన్న పశువులను రైతులు రంగులతో అలంకరించారు. పశువులను ఆలయాల వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రదక్షిణము చేశారు. ఈ సందర్భంగా సిర్పూర్ (టీ ) మండలం టోంకిని సిద్ధి హనుమాన్ మందిరం వద్ద సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పశువులకు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా టోంకిని గ్రామస్తులు మందిరం వద్దకు తీసుకువచ్చిన పశువులకు పూజలు నిర్వహించి ఊరేగింపులో పాల్గొన్నారు.

## ఖాతాదారులకు న్యాయం చేస్తాం..

**చెన్నూరు ఆగస్టు 23 ( నినాదం న్యూస్)**
చెన్నూర్ పాత బస్టాండ్ ప్రాంతంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో జరిగిన బంగారం మరియు నగదు లావాదేవి స్కాములో ఖాతాదారులకు ఎటువంటి ఆర్థిక నష్టం సంభవించకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భరోసా కల్పిస్తుందని రీజినల్ మేనేజర్ రితీష్ కుమార్ గుప్తా అన్నారు.